# పేతురు వ్రాసిన మొదటి పత్రిక

అపొస్తులుడైన పేతురు సార్వత్రిక క్రీస్తు సంఘమునకు తన ఈ మొదటి పత్రికను వ్రాస్తూ, క్రైస్తవ జీవితములో మనకు సంభవిస్తున్న శ్రమాలులో, హింసాలులో కలిగి ఉండవలసిన నిరీక్షణ గూర్చి బోధించాడు. పేతురు వ్రాసిన ఈ పత్రిక వలన ఆదిమకాలపు భక్త సంఘము ఎంతగానో పురికొల్పబడా ప్రభావములో స్థిరపడాలది. పేతురు ఈ మొదటి పత్రికను క్రీ॥శ॥ 64-66 సం॥లు మధ్యకాలములో వ్రాసియుండవచ్చును.

**పేతురు వ్రాసిన మొదటి పత్రిక-అనుక్రమణిక**

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-2 | శుభావచనములు |
| 1:3-12 | రక్షణను గూర్చి క్రైస్తవ నిరీక్షణ పై పేతురు కృతజ్ఞతా స్తుతి |
| 1:13-25 | క్రైస్తవ ప్రవర్తన |
| 2:1-12 | క్రొత్తగా జన్మించిన విశ్వాసికి ఉండవలసిన ఎదుగుదల |
| 2:13-17 | ప్రభుత్వ చట్టమునకు లోబడుట |
| 2:18-25 | సేవ అనగా ఏమి? |
| 3:1-7 | భార్యా భర్తలు |
| 3:8-15 | క్రైస్తవ సహానుభవము |
| 4:16-22 | శ్రమ అన్యాయమును సహించుట-దీనికి క్రీస్తు సాదృశ్యము |
| 4:1-11 | పాపమును విడచిపెట్టుట |
| 4:12-19 | క్రీస్తు కొరకు శ్రమపడుట ఆధిక్యతయై యున్నది |
| 5:1-4 | సంఘపెద్దలకు హెచ్చరికలు |
| 5:5-14 | అందరికొరకైన హెచ్చరికలు |

# పేతురు వ్రాసిన మొదటి పత్రిక 1వ అధ్యాయము

**శుభవచనములు**

యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు, తండ్రియైన దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి, ఆత్మమూలమున
పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తము మూలమున ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడిన
వారికి, 2 అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశముల యందు చెదరిన
వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది- మీకు కృపయు సమాధానమును విస్తరిల్లును గాక.

**రక్షణను గూర్చి క్రైస్తవ నిరీక్షణపై పేతురు కృతజ్ఞతా స్తుతి**

3 మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి
యేసుక్రీస్తు తిరిగి లేచుట మూలమున జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు పకారము మీరును
సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులైయుండుడి 17 పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానిని తీర్పు
తీర్చువాడు తండ్రిఅని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు గనుక మీరు పరదేశులై యున్నంతకాలము
భయముతో గడుపుడి 18 పితృ పారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండిబంగారముల
వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగాని 19 అమూల్యమైన రక్తముచేత, అనగా
నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా?
20 ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను గాని తన్ను మృతులలో నుండిలేపి తనకు
మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము, కడవరి కాలముల యందు ఆయన
ప్రత్యక్ష పరచబడెను. 21 కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడియున్నవి. 22
మీరు క్షయబీజము నుండికాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి
పుట్టింపబడిన వారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, 23 మిరు సత్యమునకు విధేయులవుట
చేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారైయుండి యొకని నొకడు హృదయపూర్వకముగాను
మిక్కటముగాను ప్రేమించుడి ఏలయనగా 24 సర్వశరీరులు గడ్డిని పోలిన వారు, వారి అందమంతయు
గడ్డిపువ్వువలె ఉన్నది గడ్డిఎండును దాని పువ్వును రాలును, 25 అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును
నిలుచును. మీకు ప్రకటింపబడిన సువార్త ఈ వాక్యమే.